# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

బుధవారం 22 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 22, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES




## కొడుకా నువ్వే గెల్తవ్

- పుట్ట మధుకు రూ. 10 వేలు ఇచ్చి ఆశీర్వదించిన వృద్ధురాలు

'నువ్వు ఎన్నో మంచి పనులు జేసినవ్.. పేదోళ్ల పెండ్లిండ్లు చేసినవ్. నిరుపేద విద్యార్థులకు చదువులు చెప్పించిన్.. కొడుకా ఈ ఎలచ్చన్ల నువ్వే గెల్తవ్' అంటూ మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను ఓ వృద్ధురాలు ఆశీర్వదించారు. మధూకర్ మంథని మండలం మల్లేపల్లిలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వృద్ధురాలు ఎరుకల లక్ష్మి ఆయన వద్దకు వచ్చింది. యోగక్షేమాలు తెలుసుకుని రూ. 10 వేలు చేతిల పెట్టింది. పింఛన్ డబ్బులు జమ చేసి ఇస్తున్నానని.. ఖర్చులకు ఉంచుకో కొడుకా.. అని చెప్పగా పుట్ట మధూకర్ సంబురపడ్డారు.

**- మంథని రూరల్, నవంబర్ 21**



## రేవంత్‌రెడ్డి.. నీ ఫీజులు పీకుతం..

కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎప్పుడన్న నాగలి వట్టిండ. ఎవుసం చేసిండ. ఆయనకు ఏం తెల్వదు. కానీ మూడు గంటల కరెంట్ సాలని అడ్డంపొడుగు నరుకుతుండు. ఓసారి 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకొమ్మంటడు. నోటికి ఎదత్తే అది మాట్లాడుతున్నడు. ఎదో ముఖ్యమంత్రి అయినట్లు కలలు గంటున్నడు. మూడు గంటలిచ్చే కరెంట్‌తో ఒక్క మడిగూడ తడ్వదు. గిట్లయితే పొలం పనులు బంద్‌జేయాల్సి వత్తది. కేసీఆర్ సారు అచ్చినంకనే సాగు పండుగైంది. ఆయన అన్ని మంచిగనే జేత్తుండు. రైతులంటే ఆయనకు ఎంతో ప్రేమ ఉన్నది. రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా ఇష్టమచ్చినట్లు మాట్లాడుడు బంద్ చెయ్. ఇంకో నాలుగు రోజులాగు.. నీ ఫీజులు పీకి ఇంటికి పంపిత్తం.

**- అనవేన నర్సయ్య, పెంచికల్‌పేట (కమాన్‌పూర్)**

..మధ్యపేజీలో

# ధరణి ఎత్తేస్తే దోపిడే





- మళ్లీ ఎనకటి 'కాలం' వస్తది
- పైరవీకారులు రాజ్యమేలుతరు
- పహాణి కావాలన్నా కాళ్లరిగేలా తిప్పకుంటరు
- భూముల పంచాయితీలు మొదలైతయ్
- రైతులను కాంగ్రెస్ ముంచాలని చూస్తున్నది
- ఆ పార్టీ నాయకులను నమ్మేది లేదు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

ధరణిని ఎత్తేస్తే మళ్లీ దోపిడీ మొదలైతదని, మళ్లీ ఎనకటి కాలం వస్తదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైరవీ కారులు రాజ్యమేలుతారని, లంచావతారులు పుట్టుకొస్తారని మండిపడుతున్నారు. పహాణి కావాలన్నా కాళ్లరిగేలా తిప్పుకుంటారని, ఒకరి భూమి మరొకరికి రాసి రికార్డులు తారుమారు చేస్తారని, దీంతో భూముల పంచాయితీలు మళ్లీ మొదలవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరణితో అప్పటి బాధలన్నీ తొలగిపోయి సంతోషంగా ఉన్నామని, భూమి పత్రాలు ఆన్‌లైన్‌లో భద్రంగా ఉన్నాయని, రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు సులువుగా జరుగుతు న్నాయని, పహాణిలు నిమిషాల్లో తీసుకుంటున్నామని స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు మళ్లీ పాత 'కాలం' తీసుకువచ్చి రైతుల మధ్య గొడవలు పెట్టించి, నిండా ముంచాలని చూస్తున్నారని, వారిని నమ్మేది లేదని మండిపడుతున్నారు.

**- కరీంనగర్, నవంబర్ 21(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

# నువ్వద్దు.. నీ కరెంటద్దు



## కాంగ్రెస్‌ను నమ్మితే నిండా మునుగుడే

- యాభై ఏండ్లలో చేసిందేమీ లేదు
- ఇప్పుడొచ్చి మళ్లీ మాయమాటలు చెబుతున్రు
- పూటకో మాటతో ఆగం చేస్తున్రు
- మూడు గంటల కరెంట్‌తో ఎకురమైనా తడుస్తదా..
- 10 హెచ్‌పీ మోటర్లతో ఏం ఫాయిదా..
- మమ్మల్ని అప్పల పాలు చేసేందుకేనా..
- ఒక్కో రైతు లక్ష రూపాయలు ఎక్కన్నుంచి తెస్తడు
- స్పష్టం చేస్తున్న రైతులోకం

'కాంగ్రెసోళ్లకు ఎద్దెర్కనా.. ఎవుసమెర్కనా..? ఎవుసం చేసెటోళ్లకైతే రైతుల బాధలు తెలుస్తయి. వీళ్లకేం తెలుస్తయి? అందుకే ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్రు. మూడు గంటల కరెంట్ చాలంటున్రు. ఎట్ల సాధ్యమంటే మళ్లీ 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్రు? ఒక్కో రైతు రూ.లక్ష ఖర్చు వెట్టి పెద్ద మోటర్ కొనాలా..? వాటితో మాకు ఏం ఫాయిదా..? మాపై భారం వేసి అప్పుల పాల్జేసేందుకేనా..? యాభై ఏండ్లు అధికారంల ఉండి ఏం చేయలె. ఓ కరెంట్ సక్కగియ్యలె. నీళ్లియ్యలె. పంటలు ఎండుతున్నా పట్టించుకోలె. ఆఖరుకు రైతు సచ్చిపోయినా ఆ కుటుంబాన్ని ఆదుకోలె. ఇప్పుడేమో పూటకోమాట చెప్పి పరేషాన్ చేస్తున్రు. వాళ్లను నమ్మద్దు.. వాళ్ల కరెంట్ అసలే వద్దు' అని జిల్లా రైతులు కుండబద్ధలు కొడుతున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాయమాటలపై మండిపడుతున్నారు. ఏ పార్టీ అయినా ప్రజలకు మేలు చేసేలా మాట్లాడాలే గానీ, ఇలా ఆగం చేయద్దని సూచిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నారు.

**- కరీంనగర్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

## ఆళ్లను బంగాళఖాతంల ఇసిరికొడ్తం



కాంగ్రెసోళ్లు ఉన్నప్పుడు భూముల రికార్డులు సక్కగా లేక రైతులందరం ఆగమైనం. అనుభవదారు కాలం ఉండడంతో మా భూములు ఏమైతయోనని భయపడేది. తెలంగాణ అచ్చినంక సీఎం కేసీఆర్ ధరణి తెచ్చి రైతులకు మంచి సౌలత్ జేసిండు. భూములను భద్రంగా దాచిపెట్టే పద్ధతి తెచ్చిండు. యజమాని వేలుముద్ర పెడితేగాని భూమి మార్పిడి చేసుకొనే అవకాశం లేకుంట జేసిండు. ఇప్పుడు తాసీల్దార్ కార్యాలయానికి వెళ్లిన పావుగంటలోనే రిజిస్ట్రేషన్లు జేత్తున్నరు. గింత మంచిగున్న వ్యవస్థను కాంగ్రెసోళ్లు తీసేస్తమంటున్నరు. వాళ్లు అచ్చేదిలేదు.. సచ్చేదిలేదు. ఇగ పీసీసీ అధ్యక్షుడైతే ఇష్టమొచ్చినట్లు నరుకుతున్నడు. ఎవుసం తెలియని ఆయన ఏదేదో మాట్లాడుతున్నడు. ఈ పోర్టల్‌ను బంగాళఖాతంల ఎత్తమంటున్నడు. కానీ రైతులందరం కలిసి కాంగ్రెసోళ్లను బంగాళఖాతంలోకి ఇసిరికొడ్తం.

**- ఎర్రం నారాయణరెడ్డి, రైతు, ఐతరాజ్‌పల్లి (సుల్తానాబాద్ రూరల్)**

## కాంగ్రెస్ కావాలా.. కరెంట్ కావాలా..?



ధర్మారం: కొత్తపల్లిలో మంత్రి ఈశ్వర్‌కు మంగహారతి తో స్వాగతం పలుకుతున్న మహిళ

- ప్రజలు ఆలోచించి నిర్ణయించుకోండి
- కారుకు ఓటేసి నన్ను అఖండ మెజార్టీతో గెలిపించండి
- ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

.. 12లో

## చిచ్చుపెట్టేందుకు ఆంధ్రోళ్ల కుట్రలు



- కాంగ్రెస్ హయాంలోనే బొగ్గు కుంభకోణం
- బీజేపీ పాలనలో సింగరేణి ప్రైవేటీకరణ
- రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్

.. 12లో

గోదావరిఖని: మాట్లాడుతున్న రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్

## గోస పెట్టిన కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి



- ఆ పార్టీ అబద్ధాలకు తలొగ్గితే చీకటి రోజులే
- కారు గుర్తుకు ఓటేసి, బీఆర్ఎస్‌ను ఆదరించాలి
- పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

జూలపల్లి : కుమ్మరికుంటలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

.. 12లో